

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## లోక్ అదాలత్‌తో బాధితులకు సత్వర న్యాయం

### సిద్దిపేట సిపి విజయ్‌కుమార్

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 18,(ప్రభాతవార్త):** చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈనెల 21న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజీ పడదగిన కేసుల్లో నిందితులు, ఫిర్యాదుదారులు సంబంధిత పోలీసుస్టేషన్‌ను లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజీపడొచ్చని పేర్కొన్నారు. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకు లోక్ అదాలత్ మంచి అవకాశమని చెప్పారు. రాజీ పడదగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాకేసులు, ఆస్తి, విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వహణ కేసులు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్ కేసులలో రాజీపడొచ్చన్నారు. పోలీసు అధికారులు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలవారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీపడేటట్లు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

## సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో అవకతవకలు

### న్యాయం చేయాలని ఎంపిడివోకు అభ్యర్థి ఫిర్యాదు..

**చిలిపిచెడ్, డిసెంబరు 18 ప్రభాతవార్త :** మూడో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికలు చిలిపిచెడ్ మండలంలో ముగిశాయి. బుధవారం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలతో ఫలితాలు వెల్లడైనట్లు బండపోతుగల్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రామయ్య రజిత ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు అధికా రులు అవకతవకలకు పాల్పడినట్లు అధికార పార్టీకి మద్దతు తెలిపినరని ఆరో పించారు. 11 ఓట్ల లెక్కింపులో చివరగా రికౌంటింగ్ చేయాలని అభ్యర్థి అధి కారులను కోరగా రీకౌంటింగ్‌కు వారు నిరాకరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పోలైన ఓట్లను చూపించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలపై తమకు నమ్మశక్యంగా లేదని న్యాయం చేయాలని బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రామయ్యగారి రజిత ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఆయిల్‌పామ్ కర్మాగారం జిల్లాలో ఉన్నందున ఎక్కువ మొత్తంలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ చేయిం చాలని విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్ప వని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరిం చారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రైడ్, మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగు పెంపుపైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడు 6500 ఎకరాల లక్ష్యానికిగానూ 2998 ఎకరాల శాంక్షన్ 1536 ఎక రాలు మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేశారని ఆశించిన స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు లేదని అసహనం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తి కావడంతో రైతులు రబీ సీజన్‌కు సన్నద్ధం అయ్యేలోపు జిల్లా లోని ప్రతి ఒక్క రైతును కలిసి అయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని ఆదే శించారు. ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్‌గా తీసు కొని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతుల తో సమావేశాలు నిర్వహించి టార్గెట్‌ను తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. ప్రతి రోజు పని తీరును పర్య వేక్షణ చేయాలని డిఎచ్ఓ సువర్ణను ఆదేశించారు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చేయాలని తెలిపారు. డ్రిప్ డిడి కట్టించి డ్రిప్ పెట్టించాల న్నారు. ఆయిల్‌ఫామ్ సాగు లాభదాయకం అని రెండేళ్ల వరకు అంతర పంటలు వేసుకోవచ్చని మూడో సంవత్సరం నుంచి ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయని నాలుగోసంవత్సరం నుంచి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగిం చేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలన్నారు.

## బొడిగపల్లి సర్పంచ్ ఓట్లను రీకౌంటింగ్ నిర్వహించాలి

### సర్పంచ్ అభ్యర్థి బొల్లి రవీందర్

**హుస్నాబాద్ రూరల్/ అక్కన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలం బొడిగపల్లి గ్రామంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్నికల అధికారులు,ప్రత్యర్థులు కుమ్మక్కై కౌటింగ్ సమయంలో గోల్‌మాల్ చేశారని సర్పంచ్ అభ్యర్థి బొల్లి రవీందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఓటింగ్ సజావుగానే జరిగిం దని అయితే పోలింగ్ అనంతరం లెక్కింపు సమయంలో సొమ్మసిల్లి పడిపోయానని తాను లేవగానే బయట ఉన్న కూతురు కళ్ల తిరిగి పడి పోవడంతో ఆమెను తీసుకుని హుస్నాబాద్ ఆసుపత్రికి తరలించామని అయితే ఇంటికి వచ్చే సరికి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయింది సంతకం పెట్టు అని అధికారులు తనతో సంతకం చేసించుకుని ఓడిపోయావని చెప్పారన్నారు. ఈ ఎన్నికల కౌంటింగ్ సమయంలో అధికారులు ప్రత్యర్థు లకు గుర్తులు చూపించకుండానే ఓట్ల లెక్కింపు చేశారు. గ్రామంలో ముగ్గురు బరిలో ఉంటే ఒక వ్యక్తికి కేవలం 17 ఓట్లు మాత్రమే పడడంతో అక్కడి నుండి వెళ్లిపోయాడని, తన కూతురి పరిస్థితి బాగలేకపోవడంతో అక్కడి నుండి వెళ్లిపోవడంతో ఉన్న అభ్యర్థిని 67 ఓట్ల మెజారిటీతో ఎన్నికై నట్లు ధృవీకరించారన్నారు. జరిగిన కౌంటింగ్‌లో అవినీతి జరిగిందని, తమ గ్రామానికి సంబందించిన ఓట్లను రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈవిషయంలో మండల ప్రజాపరిషత్ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.

## జిల్లా ఎన్నికల అధికారి జుల్ఫీఖర్ అలికి సన్మానం



జుల్ఫిఖార్ అలీని సన్మానిస్తున్న కలెక్టర్ తదితరులు

**టేక్మాల్, డిసెంబరు 18 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో సర్పంచ్ ఎన్నిక లను విజయవంతంగా నిర్వహించిన మెదక్ జిల్లా ఎన్నికల అధికారి జుల్ఫీఖార్ అలీని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నాగేష్, పంచాయతీ అధికారి యాదయ్యలు పూలమాలలతో, శాలువలతో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా టేక్మాల్‌కు చెందిన పలువురు నాయ కులు సుధాకర్, సలీం, తౌసిక్, మజర్, రమేష్, పాపయ్య, వీరప్ప, మాన్‌కిషన్, భాస్కర్, సిద్దయ్య, రవి, మాట్లాడుతూ జుల్ఫీఖార్ అలీ టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిపై చదువులు హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి గెజిటెడ్ ఆఫీసర్‌గా పనిచేస్తుండగా ఈ సర్పంచ్ ఎలక్షన్లలో సొంత జిల్లా, మెదక్ జిల్లా ఎన్నికల అధికారిగా రావడం, తన చదివిన సొంత స్కూల్లోకి రావ డం జిల్లా కలెక్టర్‌ద్వారా సన్మానించబడడం టేక్మాల్ గ్రామానికి గర్వకారణ మైం దన్నారు, ఆయన పాటు చదివిన విద్యార్థులు చదువు చెప్పిన గురువులు, స్నేహితులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫొటో/సిద్దిపేట-5 : బిసిసిఐ సీనియర్ పురుషుల విజయ్ హజారే

## క్రికెట్ జట్టు జిల్లా కెప్టెన్‌గా సుమంత్, వైస్ కెప్టెన్‌గా అసద్

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 18,ప్రభాతవార్త :** తెలంగాణ టి-20 టోర్నమెంట్‌కు సిద్దిపేట జిల్లా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అరె సుమంత్, వైస్ కెప్టెన్‌గా అసద్ ఎంపికైనట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కల కుంట్ల మల్లికార్జున్ గురువారం తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్స్ జట్టు ఎంపికచేయడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి 45 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఎంపికలో విజయ్‌బాబు, మధు పాల్గొన్నారు. కాగా ఈనెల 24న రాజ్‌కోట్‌లో జరగనున్న బిసిసిఐ సీనియర్ పురుషుల విజయ్ హజారే ట్రోఫీకి సిద్ది పేట అల్ రౌండర్ అర్బాజ్ ఎంపికపై జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా అర్బాజ్‌ను సత్కరించారు. కార్య క్రమంలో విజయ్, మహేష్, శ్రీధర్, బాబు, మధు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రోఫీకి ఎంపికైనా అల్ రౌండర్ అర్బాజ్ సన్మానిస్తున్న దృశ్యం

# అభివృద్ధిలో సర్పంచ్‌లు భాగస్వాములు కావాలి

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సర్పంచ్‌లను అభినందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్/ హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు 18, ప్రభాతవార్త**

మూడోవిడత సర్పంచ్ ఎన్నికల్లో హుస్నాబాద్‌లో జరిగిన పోలింగ్ అభినందనీయమని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన ఎన్నికల్లో సినీ యాక్టర్లు, మొత్తం అధికార యంత్రాంగం కదిలిన అక్కడ 50 శాతం పోలింగ్ నమోదు కాలేదని, గ్రామీణ ప్రాం తాల ప్రజలు ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో పెద్ద ఎత్తున 80 శాతానికి పైగా ఓటింగ్‌లో పాల్గొనడం సంతోషకరమైన విషయమన్నారు. నూతనంగా గెలి చిన సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు తన పక్షాన, ముఖ్యమంత్రి పక్షాన, పిసిసి పక్షాన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. హుస్నా బాద్ నియోజకవర్గంలో మొత్తం 171 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ నుంచి సొంతంగా 108 మంది అభ్యర్థులు గెలిచారని, 11 మంది ఇండిపెండెంట్‌లు కాంగ్రెస్‌లోకి వస్తున్నరని తెలిపారు. మొత్తం 171 గ్రామపంచాయతీలకు 119 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో సర్పంచులు విజయం సాధించారని, ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వదించా రన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 80 శాతా నికిపైగా పోలింగ్ జరిగిన గ్రామాలకు అభినందనలు తెలిపారు. గ్రామాల్లో వృద్ధులు ఓటు వేస్తేనే ఉన్నట్లు లేకపోతే లేనట్లు అనే విధంగా వ్యవహరించడంతోనే పెద్దఎత్తున ఓటింగ్ జరిగిందని చెప్పారు. ప్రజా సమస్యలపై గెలిచిన సర్పంచులు వారి స్థాయిలోని పరిష్కారం చేసేవిధంగా ఉండాలన్నారు. సమావేశం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ బంక చందు, నాయకులు చిత్తారి రవీందర్, పద్మ, వెన్న రాజు, అక్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ రహదారి పనుల్లో వేగం పెంచండి...**

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త**

జాతీయ రహదారి పనుల్లో వేగం పెంచాలని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి, హుస్నాబాద్ మీదుగా సిద్దిపేట వరకు వెళ్తున్న జాతీయ రహదారి పనుల పురోగతిపై అధికారులతో ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు ఆలస్యం జరుగుతుం డడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆం దోళన వ్యక్తం చేశారు. వెంటనే పనులలో వేగంగా చేసి పూర్తిచేయాలన్నారు. హుస్నాబాద్ నుంచి సిద్ది పేట మీదుగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిలు, కల్వర్టులు వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.



మంబాపూర్ రైతు వ్యవసాయ పొలంలో ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ మంత్రులు

## గుమ్మడిదల మంబాపూర్‌లో విదేశీ మంత్రులు

**గుమ్మడిదల డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ దేశాల వ్యవసాయ మంత్రులు మంగళవారం రాష్ట్రంలో నంబర్‌వన్ రైతుగా గుర్తింపు పొందిన మహమ్మద్ హనీఫ్‌ను తన వ్యవసాయ పొలాన్ని సందర్శించారు. గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో ఉన్న ఆయన వ్యవసాయ పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయన పండిస్తున్న పంటలపై ఆరా తీసి మేలుకోలను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా మహమ్మద్ హనీఫ్ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్, పంటల దిగుబడి పెంపుకు అనుసరిస్తున్న మెలుకువలను మంత్రులకు వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధిస్తున్న విధానాలపై మంత్రులు ఆసక్తిగా అడిగి తెలుసుకు న్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఆర్జించే విధానాలను వారికి వివరించారు. కార్యక్రమంలో అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రైతుల వ్యవసాయ ప్రతిభకు ఇది అంతర్జాతీయస్థాయిలో గుర్తింపుగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో విశేష పూజలు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి అమ్మవారికి క్షీరాభిషేకం, లక్ష పుష్పార్చన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు నిరంజన్ శర్మ మాట్లాడుతూ అమ్మవారికి క్షీరాభిషేకంతో పాటు లక్ష పుష్పార్చన చేసిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని, లక్ష్మీదేవి ఆశీర్వాదం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ దంపతులతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి క్షీరాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయారని ఆగ్రహంతో ఓటర్లపై దాడి

### పోలీస్ స్టేషన్‌లో గ్రామస్తులు ఫిర్యాదు : కేసు నమోదు

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి ఓడిపోయారన్న ఆగ్రహంతో ఆ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అనుచరులు గ్రామస్తులపై దాడి చేసిన సంఘటన నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామంలో ఈనెల 17న బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ రంజిత్ కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... కాగజ్‌మద్దూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తన సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చేతిలో ఓడి పోయింది. దీంతో జీర్ణించుకోలేక ఆగ్రహించిన బిఆర్ఎస్ నాయకులు భోగ పురు షోత్తం, భోగ అరుణ్‌కుమార్, మన్నె శ్రీకాంత్ ముగ్గురు కలిసి గ్రామానికి చెందిన మహమ్మద్ యూనస్ అలీ షాప్ వద్దకు వచ్చి రాళ్లతో ఇటుకలతో షాపుపైకి విసిరి యూనస్ అలిపై దాడిచేయడంతో కుడి కన్నుకు తీవ్ర గాయం అయిందన్నారు. నీకు రూ. 50 వేల ఇచ్చామని ఓటువేయలేదు అంటూ అసభ్యంగా మాట్లాడారు. అంతేగాక అదే సమయంలో గ్రామానికి చెందిన ఉప్పరి సాయికిరణ్, సాదుల్‌నగర్ శివ ఇద్దరు కలిసి ఇంటికి వెళుతుండగా ఈ ముగ్గురు కలిసి ఓటు వేయలేదని అసభ్యంగా మాట్లాడుతూ దాడి చేశారన్నారు. అంతేగాక టిఆర్ఎస్ నాయకులు పలువురి గ్రామస్తులపై దాడులు చేశారని తెలిపారు. ఈ క్రమంలోనే గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సాధుల్‌నగర్ విజయ, శివకుమార్ ఇంటికి వెళుతుండగా వారిని ఇష్టం వచ్చినట్లు బూతుమాటలు తిట్టారని తెలిపారు. దీంతో ఫిర్యాదు దారుడు మహమ్మద్ యూనస్ అలీ టిఆర్ఎస్ నాయకుల దాడులతో గ్రామస్తులకు ప్రాణభయం ఉందని పేర్కొంటూ తమకు రక్షణ కల్పించాల్సిందిగా మహమ్మద్ యూనస్ అలీ కోరారు. మహమ్మద్ యూనస్ అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు

### వార్డు మెంబర్‌కు సన్మానం

**చిలిపిచెడ్, డిసెంబరు 18 ప్రభాతవార్త :** బుధవారం జరిగిన మూడవ విడత ఎన్నికల్లో ఫైజాబాద్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాల్గవ వార్డు మెంబెర్ అభ్యర్థిగా నిల్చున్న రామస్వామి ఇందిరాసుధాకర్‌గౌడ్ ప్రత్యర్థి వార్డు మెంబెర్ మ్యాకల గీతరవీందర్‌పై 19ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే ఇందిరా సుధాకర్‌గౌడ్ నాల్గవ వార్డు ప్రచారంలో ప్రజలకు తనను వార్డు మెంబెర్‌గా గెలిపిస్తే గ్రామంలోని పెద్ద చెరువు కట్టను బాగుచేయిస్తానని హామీ ఇచ్చారు .ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారమే గెలిచిన 24గంటల్లో చెరువుకట్టను బాగుచేయించాడు. ఇచ్చిన హామీకి కట్టుబడి చెరువు కట్టను బాగుచేయించడంతో ప్రజలు ఇందిరా సుధాకర్‌గౌడ్ ను అభినందించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

## గణపురం ఆనకట్టకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**మెదక్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల మెదక్ జిల్లా రైతాంగం నేడు అగమ్యగోచర స్థితిలో ఉంది. యాసంగి పంట సాగు చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడు తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. గురువారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, హరీష్ రావు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టు నుండి గణపురం ఆనకట్టకు సాగునీరు విడుదల చేస్తారా లేదా అన్న అంశంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వక పోవడం దారుణమన్నారు. పాపన్నపేట, హవేలీఘన్పూర్, కొల్చారం, మెదక్ రూరల్ మండలాల్లోని వేలాది ఎకరాలు గణపురం కట్టపైనే ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మ తుల పేరుతో ప్రభుత్వం నీటిని ఖాళీ చేసింది. నిజానికి ఈ పనులు వేసవి కాలంలోనే పూర్తి చేసి ఉంటే ఇప్పుడు యాసంగికి ఇబ్బంది ఉండేది కాదన్నారు. గణపురం ఆనకట్టకు సాగునీటి విడుదలపై ప్రభు త్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, యాసంగి సాగుపై మెదక్ జిల్లా రైతాంగం తీవ్ర అయోమయంలో ఉందన్నారు. వేసవిలో చేయాల్సిన సింగూరు మరమ్మతులు ఇప్పుడు చేయడం ప్రభుత్వ అసమర్థత కు నిదర్శనమన్నారు. కేసీఆర్ పాలనలో బోరు బండి మాయమైతే, రేవంత్ పాలనలో మళ్లీ బోర్లు వచ్చాయన్నారు. సింగూరు ప్రాజెక్టు నీటిపై మెదక్, నిజామాబాద్ రైతుల హక్కును కాపాడాలన్నారు. సాగునీరు ఇవ్వకపోతే క్రాఫ్‌హాలిడే ప్రకటించి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని, గత యాసంగి, ఈ వానాకాలం బకాయి 1800 కోట్ల బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి యాప్‌లు, మ్యాప్‌లు కాదు.. నీళ్లు, కరెంటు, ఎరువులు కావాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల కోసం "మీ డబ్బు - మీ హక్కు"

### డిసెంబర్ 20న సంగారెడ్డిలో ఉమ్మడి శిబిరం

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 18,ప్రభాతవార్త :** క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు "మీ డబ్బు – మీ హక్కు" అనే ఇతివృత్తంతో మూడు నెలల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ నర్సింగ్‌రావు తెలిపారు. బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకోని పొదుపు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్యలక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కలిసి ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తున్నాయని వివరించారు. అందులో భాగంగా డిసెంబర్ 20న సంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోనిఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల నిజమైన యజమానులు ఈ శిబిరానికి హాజరై సంబంధిత బ్యాంకు శాఖలు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, స్టాక్ బ్రోకరేజీ సంస్థలు లేదా ఆన్‌లైన్ స్టాక్ బ్రోకర్లను సంప్రదించి తమ ఆస్తులను పొందవచ్చని సూచించారు. అలాగే, బ్యాంకుల్లో 10 సంవత్స రాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలను ఆర్‌బీఐ నిర్వహిస్తున్న ఉద్గమ్" వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం





రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న కలెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు

**పటాన్‌చెరు, డిసెంబరు 18, ప్రభాత వార్త**

క్రీడలు వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం ఇస్నా పూర్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ (టిజిఎస్‌ఆర్ఇఐఎస్)లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం గురుకులపాఠశాలలో జాతీయ జెండాతోపాటు స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్య క్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడా కారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా వేదిక కావడం ఎంతో సంతోష కరమన్నారు. నిత్యజీవితంలో ముఖ్యంగా అమ్మాయి లకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని తెలి పారు. పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులు విద్య, ఉద్యోగాలు మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతా యన్నారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలో జరగడం హర్షించదగ్గ విష యం అన్నారు. క్రీడా పోటీల నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాం క్షించారు. క్రీడల ద్వారా అమ్మాయిలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, క్రీడాశాఖలు అన్ని క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపుతో వచ్చే పతకాలు మాత్రమే గొప్పవి కాదని, క్రీడల్లో పాల్గొనడమే నిజమైన విజయమని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వివిధ సం క్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు 35 విభాగాలకు చెందిన నిష్ణాతులైన కోచులతో విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిలో అర్హత గల పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్య క్రమంలో గురుకుల కోఆర్డినేటర్ కల్పన, పటాన్‌చెరు తహసీల్దార్ రంగారావు, అధికా రులు, ప్రిన్సిపాళ్లు, పీఈటీలు, పీడీలు, ఉపాధ్యా యులు, విద్యార్థి నులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

**అల్లాదుర్గం, డిసెంబరు 18,ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై జీవితం పై విరక్తితో ఒక వ్యక్తి మండలపరిధిలోని ముస్లాపూర్ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. ఎస్ఐ శంకర్ కథనం ప్రకారం... ముస్తాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి శేఖర్(30) కామారెడ్డిజిల్లా గాంధారి మండలానికి ఇల్లరికం వెళ్లాడన్నారు. మూడు నెలల పాటు భార్యతో జీవనం చేశాక ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో విడిపోయారన్నారు. స్వగ్రామమైన ముస్లాపూర్‌లో ఉంటూ తాగుడుకు అలవాటుపడ్డాడని చెప్పారు. 10 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన శేఖర్ ఒక చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతుడి సోదరుడు ఉప్పరి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వివరించారు.

### పురుగుల మందు తాగి మరొకరు...

**పాపన్నపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త :** జీవితంపై విరక్తితో క్రిమిసంహార మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం జరిగింది. పోలీ సులు, కుటుంబీకుల, స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామానికి చెందిన బైకాని శ్రీను(45) డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆరు నెలల క్రితం చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరగడంతో చికిత్స పొంది ఇంటివద్దే ఉంటున్నాడు. బుధవారం భార్య ఎలీషా వ్యవసాయ కూలీ పనులకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేరని గమనించి పంటపొలాల కోసం తెచ్చి ఉంచిన మందు తీసుకొని వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళి మద్యంలో కలుపుకొని తాగి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. ఇది అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబీకులు పాపన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి భార్య ఎలీషా, ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

### బహిరంగంగా మద్యం తాగిన ముగ్గురిపై కేసు

**జహీరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన మగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... పస్తాపూరర్ గ్రామ శివారులో ఆర్ఎల్ఆర్ పాఠశాల పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి చుట్టుపక్కలవారికి ఇబ్బందులు కల్గిస్తుం డటంతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వినయ్‌కుమార్ వివరించారు.



ఫర్టిలైజర్ డీలర్లు,ఏఈవోలకు అవగాహన కల్పిస్తున్న ఏడి అనిల్‌కుమార్

## యూరియా కొనుగోలుకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

### డివిజనల్ వ్యవసాయాధికారి అనిల్‌కుమార్

**ములుగు, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** ఇకనుంచి రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలని డివిజనల్ వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం ములుగు మండల వ్యవసాయాధికారి ప్రగతి ఆధ్వర్యంలో ఈ యాప్‌పై డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్స్ డీలర్లకు, ఏఈవోలకు రైతువేదికలో ఏడి అనిల్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగులో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను రైతులు డౌన్‌లోడ్ చేసుకొని వారి వివరాలు, కొనుగోలు చేసే దుకాణం, బస్తాలను నమోదు చేస్తే రైతుల ఫోన్‌కు బుకింగ్ ఐడి మెసేజ్ వస్తుందని, 24 గంటల వ్యవధిలో బుకింగ్ ఐడి ద్వారా దుకాణంలో కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఈ యాప్ ద్వారా పారదర్శకంగా దుకాణాల వారీగా ఎరువుల నిల్వ వివరాలు తెలుసుకొని కొనుగోళ్లు జరపవచ్చన్నారు. ఈనెల 20 నుండి ఈ యాప్ ద్వారా యూరియా అమ్మకాలు జరుగుతాయని, డీలర్లు, ఏఈవోలు రైతులకు ఈ యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ములుగు, వర్గల్, మర్కుక్, జగదేవ్‌పూర్ వ్యవసాయాధికారులు, ఏఈవోలు, ఫర్టిలైజర్స్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవాలి

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడమే నాయకుల ప్రధాన ధ్యేయం కావాలని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గొడుగు జ్యోతిస్వామి గురువారం ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కృషికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాభివృద్ధి దిశగా జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పనుల్లో నిమగ్నం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, తెరాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అంజియాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్‌పై అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న ఏఈవోలు, డీలర్లు

**గజ్వేల్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** యూరియా బుకింగ్‌కు సంబంధించిన కొత్త యాప్‌పై వ్యవసాయశాఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీలర్లు, ఏఈవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గజ్వేల్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి పాల్గొన్నారు. ఈనెల 20వ తేదీనుండి యూరియా బుకింగ్ యాప్ అమలులోకి వస్తుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుండే కావాల్సిన యూరియా బుక్ చేసుకొని సంబంధిత బుకింగ్ కోడ్ ద్వారా యూరియాను పొందవచ్చని తెలిపారు.

## పేద మహిళకు కుట్టు మిషన్ అందజేత

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 18,ప్రభాతవార్త :** డిజి అలయన్స్ గందె ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో అలయన్స్ హరివిల్లు క్లబ్ కార్యదర్శి చందా అరుణ సదాశివ, సాహితి, సందీప్ సహకారంతో రాంపూర్ గ్రామానికి చెందిన పేద మహిళ చెరువల్లి రజితకు ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా డిజి అలయన్స్ గందె ఈశ్వర్ చరణ్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందన్నారు. ఐసిసి ఇంటర్నేషనల్ పిడిజి అలయన్స్ ఆలయన్స్ ఆత్మ రాములు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వైకుంఠం, గంగిశెట్టి కైలాసం, జిల్లా రేణుక, సిద్దయ్య, ఆయా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగిన బిఆర్‌ఎస్ హవా

### ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత పోలింగ్

**కొండపాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కుకునూరుపల్లి మండలంలో 14 గ్రామ పంచాయతిలకుగాను 12 పంచాయతిల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందగా 2 గ్రామ పంచాయతిల్లో కాంగ్రెస్ నఅభ్యర్థులు గెలుపొందారు. కుకునూరుపల్లిలో మల్లం కనకవ్వ బిఆర్‌ఎస్, లకుడారం చింతల శిల్ప బిఆర్‌ఎస్, మాత్‌పల్లి బచ్చలి శ్రీలత బిఆర్‌ఎస్, మేదినిపూర్ మధుమోహన్ బిఆర్‌ఎస్, మంగోల్ దమ్మకపల్లి కర్ణాకర్ బిఆర్‌ఎస్, బొబ్బాయిపల్లి కన్నెమైన సంపత్ బిఆర్‌ఎస్, చిన్నకిష్టాపూర్ సోమి రేణుక బిఆర్‌ఎస్, రాయవరం బుడిగె రమేష్, తిప్పారం అకుల భద్రప్ప బిఆర్‌ఎస్, ఎల్లాయిగూడ సున్నం సుదర్శన్ బిఆర్‌ఎస్, కోనాయిపల్లి పిట్ల మంజుల కాంగ్రెస్, ముద్దాపూర్ తూం శ్రీకాంత్ కాంగ్రెస్ పోటీలో నిలిచి హోరాహోరీగా పోరాడి ఎన్నికల్లో గెలుపొందారు. కాగా రామచంద్రపూర్ రెడ్డబోయిన రాధిక బిఆర్‌ఎస్, పిటి వెంకటపూర్ దబ్బెట భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కొండపాక మండలంలో 15 గ్రామ పంచాయతిలకుగాను బిఆర్‌ఎస్ 6, 4 కాంగ్రెస్, 1 బిజెపి, 4 స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. కొండపాకలో మంచాల నవీన్ (బిజెపి), దమ్మక్కపల్లి జ్యోతి (బిఆర్‌ఎస్), సిర్సనగండ్ల యాదవ్వ (బిఆర్‌ఎస్), మర్పడ్గ బాల్‌రాజు(స్వతంత్ర), ఖమ్మంపల్లి కర్ణాకర్‌రెడ్డి (కాంగ్రెస్), గిరాయిపల్లి సంజీవరెడ్డి (బిఆర్‌ఎస్), జప్తినాచారం లక్కిరెడ్డి పావని (కాంగ్రెస్), రాంపల్లి మల్లేశం (స్వతంత్ర), దుద్దెడ మిద్దె శివకుమార్ (బిఆర్‌ఎస్), అంకిరెడ్డిపల్లి గాలి బాలయ్య (బిఆర్‌ఎస్), బందారం కొలుపుల గంగధర్ (కాంగ్రెస్), దర్గా సుజాత (స్వతంత్ర), వెలికట్ట బూర్గుల మానస(కాంగ్రెస్), రవీంద్రనగర్ వీశ్వానాథ్‌పల్లి కవిత (బిఆర్‌ఎస్), తిమ్మారెడ్డిపల్లి వెంకటేశం (కాంగ్రెస్) పార్టీల నుండి గెలుపొందారు. లకుడారం గ్రామంలో సరపంచుగా గెలుపొందిన చింతల శిల్పనర్సింలు 9 మంది వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లందరి కలిసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతు దండంపెడుతు అందరిని కలిసారు.



ఇంటిటికి తిరగి కృతజ్ఞతలు తెలుపుతున్న చింతల శిల్పనర్సింలు

# దేశంలో ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి

### డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డి

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త**

సుప్రీంకోర్టు తీర్పు చూసైనా అమిత్‌షా, మెదీ ప్రభుత్వానికి బుద్దిరావాలని ఓటుచోరీ రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డి అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై అక్రమంగా పెట్టిన తప్పుడు కేసులను కోర్టు తప్పు పట్టిన నేపథ్యంలో పదేళ్ల నుంచి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న బిజెపికి వ్యతిరేకంగా గురువారం పొన్నాల దాబా రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద బిజెపి కార్యాలయ ముట్టడించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. పదవులు కాదు ప్రజలే ముఖ్యమన్న నినాదంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకులు సోనియా, రాహుల్‌గాంధీలు అన్నారు.దేశ వ్యాప్తంగా 8000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసును సుప్రీం కోర్టు కొట్టివేయడంతో బిజెపి కుట్రలు బయడపడుతున్నాయన్నారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాల వల్ల రైతులు, పేదలు,నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని వివరించారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, డిసిసి ఓబిసిసెల్ చైర్మన్, ఆర్టీఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, బంక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న త్రీ టౌన్ పోలీసులు ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు.



సిద్దిపేటలో బిజెపి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



బిఆర్‌ఎస్ సర్పంచులతో మాజీ మంత్రి హరీష్ రావు

## తెలంగాణలో రాబోయేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే

### మాజీ మంత్రి హరీష్ రావు

**మెదక్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై గెలిచిన సర్పంచ్‌లను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన గెలిచినవారికి అభినందనలు తెలియజేశారు. ఇది మామూలు విజయం కాదు. ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్‌లు 80 నుండి 90 శాతం గెలుస్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే బిఆర్‌ఎస్ పార్టీ 40 శాతం సర్పంచ్‌లను గెలిచిందని గుర్తుచేశారు. ఓడిన వాళ్లు నిరాశ చెందొద్దు. భవిష్యత్తు ఉంటుంది. గెలిచిన వాళ్లు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలి. రెండేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుంది. హైదరాబాద్ సెక్రటేరియట్‌పైన ఎగిరేది గులాబీ జెండా. మెదక్ నియోజకవర్గంలో ఎగిరేది కూడా గులాబీ జెండానే. మెదక్ నియోజకవర్గానికి నేను కేసీఆర్ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బి ఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 18, ప్రభాతవార్త :** సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు.ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తం గా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని, వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్‌రావ్, ఇన్‌స్పెక్టర్లు రవి, సదా నాగరాజు, సిబ్బంది ఉన్నారు.





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్





మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, తదితరులు

## ఉపాధి హామీ'ని నిర్వీర్యానికి కేంద్రం కుట్ర : ఎమ్మెల్యే

**మెదక్ టౌన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పనికల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడి సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్‌పార్టీ పిలుపుమేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలువిధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ఖివికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)ఖి (వీబీజీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తినిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పని దినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. ఉపాధి హామీ పనిదినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్‌రావు, సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,సరాఫ్ యాదగిరి,ప్రభాకర్, నాగరాజు, అశ్విని, గోదల జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా అర్షనపల్లి సత్యనారాయణ

**కోహెడ, డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా అర్షనపల్లి సత్యనారాయణ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పాము బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా అర్షనపల్లి రాజు, కోశాధికారిగా వెల్డి రాజేశం, కార్యవర్గ సభ్యులుగా వెల్డి కనకయ్య, రాజారాం, అర్షనపల్లి ముని, పులి మురళి, వెల్డి బాలయ్య, వెల్డి నర్సయ్య, ఎనగంటి కనకయ్య, గోలి శ్రీనివాస్, మూర బాలయ్య, పాము రాజేశం,అర్షనపల్లి భూపతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.పద్మశాలి సమాజం సభ్యులకు అందుబాటులో ఉంటూ తన వంతు సేవలు అందిస్తానని వివరించారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పద్మశాలి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

# కక్షిదారులకు రాజీ కుదర్చటానికి అధికారులు సహకరించాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి హేమలత

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త**

రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు రాజీ కుదుర్చుటకు పోలీస్ అధికారులు సహకరించాలని జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్‌కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హేమలత పేర్కొన్నారు. ఈనెల డిసెంబర్ 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌ను ఏర్పాటు చేయుటకు కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ రాజీ చెయ్యదగ్గ కేసులలో కక్షిదారులకు రాజీ కుదుర్చుకొనుటకు చట్టబద్ధంగా సహాయాన్ని అందించాలన్నారు, కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలుపెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొనుటకు సహకరించాలన్నారు.నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో డిసెంబర్ 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు రాజీ చెయ్యదగ్గ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకొనుటకు పోలీస్ అధికారులు న్యాయవాదులు సహకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీపీ రాఘవేందర్, జోగిపేట్ ఏపీపీ స్వాతి, ఏజిపి సుధాకర్, బార్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్‌గౌడ్, సిఐ జాన్‌రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ బి.మురళి, శివంపేట్ ఎస్ఐ మధుకర్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐలు ఎం.డి.కాజా అజీజ్‌అహ్మద్, బి.అరుణ, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ ఎస్.మధు శ్రీ శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూపరాణి, సీనియర్ న్యాయవాది డి. శ్రీధర్‌రెడ్డి,రాజు నాయక్, ప్రభు, సాయిరాం, రవినాయక్ న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, పాల్గొన్నారు





మాట్లాడుతున్న న్యాయమూర్తి హేమలత

## ఎఫ్‌పివో సభ్యత్వంతో బహుళ ప్రయోజనాలు

### -డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**ములుగు, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** రైతులు ఎఫ్‌పివో (ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్)లో సభ్యులుగా చేరడంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ములుగు పిఏసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి అన్నారు. గురువారం ములుగులోని పిఏసిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధి, పంటలకు మంచి ధరలు, ప్రభుత్వ పథకాల లబ్ధితో పాటు ఆధునిక వ్యవసాయ సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకు ములుగు పిఏసిఎస్‌కు ప్రభుత్వం ఎఫ్‌పివోను అనుసందానంచేసి సేవలను విస్తృతపరిచిందన్నారు. రూ.2990 వాటా ధనం చెల్లించి పిఏసిఎస్‌తోపాటు ఎఫ్‌పివోలో సభ్యులుగా చేరి ప్రభుత్వం ద్వారా అదనంగా మరో రూ.2వేలు ఈక్విటీ గ్రాంట్, పిఏసిఎస్ పాలకవర్గ ఎన్నికల్లో ఓటు హక్కును పొందవచ్చని సూచించారు.

## మండలంలో నూతన సర్పంచ్‌లు వీరే

**కొమురవెల్లి, డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని 11 గ్రామాలలో జరిగిన మూడో విడత ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. కొమురవెల్లి సర్పంచ్‌గా పద్మ, గురువన్నపేట సర్పంచ్‌గా జహంగీరు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. తపాస్‌పల్లి సర్పంచ్‌గా పుట్ట కనకరాజు బిఆర్‌ఎస్, రాంసాగర్ సర్పంచ్‌గా రాజలక్ష్మి కాంగ్రెస్, గౌరాయిపల్లి సర్పంచ్‌గా రాజు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. మరిముత్యాల జంగని రవి కాంగ్రెస్, అయినాపూర్ కళ్యాణి కాంగ్రెస్ సర్పంచ్‌లుగా గెలుపొందారు. పోసాన్‌పల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి నరసయ్య, రుసులాబాద్ సర్పంచ్‌గా అనూష బిఆర్‌ఎస్,కిష్టంపేట సర్పంచ్‌గా జ్యోతి కాంగ్రెస్, లేనినగర్ సర్పంచ్‌గా పరుశరాములు బిఆర్‌ఎస్ గెలుపొందారు. కాగా కొమురవెల్లి గ్రామంలో 12 వార్డులకు వార్డు సభ్యులు ఉప సర్పంచ్ ఎన్నిక డ్రా సిస్టంలో ఎన్నుకోగా ఉప సర్పంచ్‌గా పోతుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : కరుణాకర్‌రెడ్డి



మర్కుక్‌లో బోరువేయిస్తున్న బిఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

**మర్కుక్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో గల ముదిరాజ్‌కాలనీలో నీటి సమస్యను తీర్చడానికి బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి సొంత ఖర్చులతో గురువారం బోరు వేయించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు సుధాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సాయిని మహేష్, పుట్ట రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షర్ల బకాయిలు, డిఎలు విడుదల చేయాలి

### పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్



నియామకం పత్రం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 18,ప్రభాతవార్త :** పెన్షర్ల బకాయిలు, డిఎలు వెంటనే విడుదల చేయాలని పెన్షనర్ల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2005-28 సంవత్సరానికి గానూ పెన్షనర్ల సంఘం జిల్లా ఎన్నికలు గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నగదు రహిత వైద్య చికిత్సను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా రాగుల రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శిగా జైన సత్యం ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శిగా రామకిష్టయ్య, సహాఅధ్యక్షులుగా రాజేశం, ఉపాధ్యక్షులుగా కృపాసాగర్, జానకీరాములు, ప్రేమలత, కార్యదర్శులుగా బాలకృష్ణరెడ్డి, గోపాల్, నిర్వహణ కార్యదర్శులుగా రాజగోపాల్‌రావు, రాఘవరెడ్డి, లక్ష్మి, ప్రచార కార్యదర్శిగా మల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్లుగా వెంకటరాములు, దేవేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

## మెజారిటి స్థానాలు కైవసం చేసుకున్నాం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునాతాలక్ష్మారెడ్డి

**శివ్వంపేట, డిసెంబరు 18 ప్రభాతవార్త :**

నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకంటే బిఆర్‌ఎస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకున్నామని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోమారం గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కార్యకర్తలను, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని విమ ర్శించారు. ఈ అరాచకాల కారణంగానే కొన్ని కీలక సీట్లు చేజారాయని, భయాందోళన వాతావరణంలోనే కాంగ్రెస్ కొద్దిపాటి స్థానాలు సాధించిందని పేర్కొన్నారు. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులే దొరకని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పోలీసుల సహకారంతో దాడులు, బెదిరింపులు జరగిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో వ్యవహరిస్తే తాము మోనంగా ఉండబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకున్న విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ భేదం లేకుండా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమణగౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో పార్టీకి అధిక స్థానాలు దక్కేందుకు కృషి చేసిన ప్రతీ నాయకుడికి, కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, తాజా సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేట ,డిసెంబరు 18, ప్రభాత వార్త :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు శంకరమ్మ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు . గ్రామ ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రూ5 వేలు ఆర్థిక సాయం అందించారు. వారితోపాటు గ్రామపంచాయతీ ద్వారా రూ.10 వేలు గ్రామ ప్రజా ప్రతినిధుల ద్వారా రూ.6 వేలు ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు చంద్రయ్య , రిజ్వానా బేగం మోహిజ్, మంజుల జంగేష్, నాగరాజు, వెంకట మ్మ మల్లయ్య నాయకులు జంగయ్య, మల్లయ్య, శ్రీశైలం, ఖాజాపాషా, ము త్యాలు, శేఖర్, శివ, బాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా పూర్తిచేసిన శబరిమల పాదయాత్ర

**సదాశివపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
శరణన్నవారికి శబరికొండ నుండి దిగివచ్చే అయ్యప్పస్వామి చెంతకు నడుచుకుంటూ వెళ్లారు సదాశివపేట, సంగారెడ్డి భక్తులు. ఎర్ర నరసింహ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అక్టోబర్ ఆరోతేదీన సంగారెడ్డి నుండి 28 మంది అయ్యప్పస్వాములు శబరిమలయాత్రకు బయలుదేరారు పాద యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుని వారు నవంబరు 22వతేదీన తిరిగి సదాశివపేటకు చేరుకున్నారు. ఈసందర్భంగా గురుస్వామి నరసింహగౌడ్ మాట్లాడుతూ 55రోజులకు పూర్తికావలసిన పాదయాత్ర 48రోజులలో పూర్తిచేశామని అలాగే సుమారు 1250కిలోమీటర్లు ప్రయాణాన్ని తిరుపతి, కాణిపాకం, అరుణాచల గిరిప్రదక్షిణ చేయడం వలన సుమారు పదిహేను వందల కిలోమీటర్లు పాదయాత్ర చేయవలసి వచ్చిందని ఈయాత్ర మాకు జీవితంలో మరువలేని సంతృప్తిని ఇచ్చిందని వారు అన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేసిన స్వాములను సత్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గురుస్వామి, చింతా గోపాల్, సుధాకర్‌నాయుడు, అశోక్, గోపాల్ గురుస్వాములతోపాటు మాలధారణ చేసిన అయ్యప్పస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కుట్రలు మానుకోవాలి

**-సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య**



కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య

**కొండాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పథకం రద్దుకై కేంద్ర ప్రభుత్వం కుట్రలు మానుకోవాలి సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య అన్నారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ పేరుతో ఉపాధిహామీ పథకానికి రాంరాం పలకనున్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు వెంకన్న, సుదర్శన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేయాలి

**-నూతన సర్పంచులకు సన్మానంచేసిన కాట శ్రీనివాస్‌గౌడ్**

**గుమ్మడిదల, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని కాటా శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో మండల నాయకులతో పంచాయతీలకు మొదటివిడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన, విజయంసాధించిన సర్పంచులతోపాటు వార్డుమెంబర్లను బుధవారం ఆయన నివాసంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డిరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, సోలక్‌పల్లి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోవర్ధన్ గౌడ్, జానాభాయ్, నాయకులు ఎంపి.అశోక్, నూతనసర్పంచ్‌లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ గ్రామంలో గురువారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మతల్లి జాతరకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపిపి దేవానంద్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, ఆలయకమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిబి పాటిల్‌ను కలిసిన కోర్పోలు సర్పంచ్



మాజీ ఎంపి బిబి పాటిల్‌ను కలుసిన కోర్పోలు సర్పంచ్

**చౌటకూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కోర్పోలు పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైన సునీత ప్రవీణ్‌రెడ్డి మాజీ ఎంపి బిబి పాటిల్‌ను గురువారరం హైద్రాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బిజెపి మద్దతుతో పోటీచేసి 438ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికవడం ఆనందంగా ఉందని బిబి పాటిల్ సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సార రాజ్‌కుమార్, చందాపురం ముకుందం ముదిరాజ్, చందాపురం రమేష్ ముదిరాజ్‌లు ఉన్నారు.

## పంచాయతీ ఫలితాలు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

**-సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్**

**జహీరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
పంచాయతీ ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఉన్నాయని, ప్రజలు బిఆర్ఎస్‌కు మద్దతుపలికారని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు అన్నారు. నియోజకవర్గంలోని గొడిగార్‌పల్లి, ఈదులపల్లి, న్యామతాబాద్ సర్పంచ్‌లుగా బిఆర్ఎస్ మద్దతుదారరులు ఎంపికకాగా ఎమ్మెల్యే సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కోహీర్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, సంజీవ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భూమన్న, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

**రామయంపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్(ఆర్) గ్రామంలో కొమ్మగల్ల రాజమణి - దావీద్‌ల కూతురు సంగీత వివాహం దోమకొండలో అంగరంగవైభవంగా జరిగింది. ఈవివాహానికి ప్రముఖ సంఘ సేవకులు వెంకుగారి రాజిరెడ్డి గ్రామస్థుల ద్వారా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన వ్యక్తి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పుర్ర జగదీష్, బండారి నవీన్, కొమ్మగల్ల శ్రీకాంత్, కొమ్మగల్ల ప్రభాకర్, స్వామి, చిరంజీవి, ప్రవీణ్, రాజగౌడ్, ఎల్లమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని మార్చి కూలీల పొట్ట కొట్టొద్దు



ఉపాధిహామీ నూతన చట్టం కాపీలను దగ్ధం చేయటానికి ప్రయత్నిస్తున్న దృశ్యం

**సదాశివపేట, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ చట్టాన్ని పథకంగా మార్చి కూలీల పొట్ట కొట్టొద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. మార్చిన కొత్త బిల్లు కాపీలను గురువారం సదాశివపేట మండలం ఆత్మకూర్ చౌరస్తాలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ ఉపాధిహామీ పనిహక్కుగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పక్కనపెట్టి పథకంగా మార్చడం పేదలపై కేంద్ర ప్రభుత్వం దాడిచేయడమే అన్నారు. పరిమిత నిధులతో అర కొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (విబిజిఆర్ఎఎంజి) అనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. చట్టాన్ని పథకంగా పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై పేదలు, కూలీలు ఆధారపడేలా చేస్తుందని విమర్శించారు. ఇప్పటి వరకు కూలీల డిమాండ్‌ను బట్టి ఉపాధిని కల్పించే విధానాన్ని మార్చివేసి, స్థానికంగా అవసరం ఉంటేనే పనులు కేటాయించే పద్ధతిని అమలు చేయనున్నారని, దీనివలన కూలీలకు పనులు దొరికే పరిస్థితి లేదని అన్నారు. మహాత్మాగాంధీ పేరును నూతన బిల్లు తొలగిస్తుందని, నిధులకోసం రాష్ట్రాలను మరింతగా కేంద్రంపై ఆధారపడేలా చేస్తుందని అన్నారు. వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రూపొందించిందని, 2005 నుండి ఇప్పటివరకు కూలీలు జీవనోపాధి ఉపాధి ద్వారా పొందుతున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం 90శాతం రాష్ట్ర ప్రభుత్వం 10శాతం నిధులతో కొనసాగుతున్న ఉపాధిని కేంద్రప్రభుత్వం 60శాతం నిధులు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిరుద్యోగ భృతి కూడా కేంద్రం రాష్ట్రాలపై రుద్దడం మంచిది కాదని, కూలీలు, పేదలు తిరగబడితే కేంద్ర ప్రభుత్వం తోక ముడుచుకోవాల్సి వస్తుందని అన్నారు. ఉపాధిహామీ వలన రైతులకు రోడ్లు, చెరువు కుంటల మరమ్మతులు, ముళ్ళపొదల తొలగింపు అనేకరకాలుగా ఉపయోగపడిందని అన్నారు. ఉపాధిహామీ పనులను తొలగిస్తే పేదల ఆగ్రహానికి కేంద్రప్రభుత్వం గురికాక తప్పదని అన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏసోబు, కుమారు, విజయరావు, కృష్ణ, దేవదాసు, రాములు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో కాంగ్రెస్‌కు భారీ స్థానాలు

**న్యాల్‌కల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలంలోని 35 గ్రామ పంచాయతీలకు బుధవారం జరిగిన 3వ విడత పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులను బలపర్చి సర్పంచ్‌కుర్చీలపై కూర్చోబెట్టారు. మండలంలో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని బసంత్‌పూర్‌లో బిరేదార్ విజయలక్ష్మి(కాంగ్రెస్), శంశల్లాపూర్‌లో అశ్విన్‌కుమార్‌పాటిల్(కాంగ్రెస్), అమీరాబాద్‌లో విజయ కనీఫ్(కాంగ్రెస్), కాకిజనవాడలో లక్ష్మారెడ్డి(కాంగ్రెస్), గణేష్‌పూర్‌లో ప్రకాష్‌పాటిల్(కాంగ్రెస్), తాటిపల్లిలో రిలుకా(కాంగ్రెస్), మిర్జాపూర్(ఎన్)లో ఎర్రోల్లా అక్కమ్మ(కాంగ్రెస్), చాల్కిలో జనార్ధన్‌రెడ్డి(కాంగ్రెస్), చినిగేపల్లిలో సుధాకర్(కాంగ్రెస్), హుస్సేన్‌నగర్‌లో జానాబాయి(కాంగ్రెస్), మల్గిలో అమీనాభి(కాంగ్రెస్), హుసెల్లిలో రేవంత్‌కుమార్(కాంగ్రెస్), ఖలీల్‌పూర్‌లో ఎస్.వెంకటేశం(కాంగ్రెస్), మిర్జాపూర్(బి)లో ఎక్కెల్లి నిర్మలాజగన్నాథ్‌రెడ్డి(కాంగ్రెస్), గంగ్వార్‌లో సుకుమార్(కాంగ్రెస్), డప్పూర్‌లో జగదాంబ(కాంగ్రెస్), టకూర్‌లో వి.సంగీత(కాంగ్రెస్), ముంగిలో అరుణారెడ్డి(కాంగ్రెస్), మెటల్‌కుంటలో పోలీస్ పాటిల్ విజయలక్ష్మి, మామిడ్గిలో సి.జగన్నాథ్‌రెడ్డి, రాంతీర్థంలో శ్రీనివాస్‌రెడ్డి, వడ్డిలో బి.సరస్వతి(కాంగ్రెస్), గుంజోటిలో దేశెట్టి పాటిల్(బిఆర్ఎస్), హద్నూర్‌లో ఎంఆర్ ప్రవీణ్‌కుమార్(బిఆర్ఎస్), న్యాల్‌కల్‌లో జ్యోతిలక్ష్మి(బిఆర్ఎస్), న్యామతాబాద్‌లో కొత్తపల్వి శ్రీకాంత్ రెడ్డి, హుమ్నాపూర్‌లో ఎం.చందు(బిఆర్ఎస్), ముర్తుజాపూర్‌లో నాగమ్మ(బిఆర్ఎస్), రాఘవాపూర్‌లో విజేందర్‌రావు(బిఆర్ఎస్), రత్నాపూర్‌లో పవిత్ర(బిఆర్ఎస్), ఇబ్రహీంపూర్‌లో అశోక్‌పాటిల్ (బిఆర్ఎస్), రేజింతల్‌లో కుడుముల ఉమారాణి(బిఆర్ఎస్), కల్బేమల్‌లో జి.శివకుమార్(బిఆర్ఎస్), రాజోలాలో వెంకటరావుపాటిల్(బిఆర్ఎస్)లను ఓటర్లు తమ గ్రామసర్పంచ్‌లుగా ఎన్నుకున్నారు.
మండలంలోని అత్నూర్‌లో స్వతంత్ర అభ్యర్థి అర్చనాపాటిల్‌కు గ్రామస్థులు సై అన్నారు. రుక్మాపూర్, మరియంపూర్, చీకుర్తి గ్రామాల ప్రజలు తమ సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొనుగోలు కేంద్రానికి తరలించిన అందరి డబ్బులు

**-లబోదిబోమంటున్న అన్నదాతలు**



కొనుగోలు కేంద్రానికి తరలించిన సోయాబీన్

**సంగారెడ్డి, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రానికి పండించిన ధాన్యం అమ్ముకుంటే 2358 రూపాయల మద్దతుధరతో పాటు సకాలంలో డబ్బులు అందుతాయన్న ఆశ అన్నదాతల్లో నీరుగారిపోతోంది. నెలరోజుల క్రితం కేంద్రానికి తరలించిన సోయా కాంట చేసిన రైతులకు నెలరోజుల అయినప్పటికీ డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలకు పంటలను సరఫరాచేసి ఆర్థికంగా లబ్ది చెందాలని చెబుతున్న అధికారుల, పాలకుల మాటలు నీటిమూటలుగా మారుతున్నాయని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 7వేల క్వింటాళ్ల సోయాను కొనుగోలు చేసి జిల్లాస్థాయికి వివరాలు పంపినా, రైతులకు మాత్రం డబ్బులు అందకపోవడం విస్మయాన్ని చాటుతోంది. ఈ విషయమై జిల్లా అధికారిని వివరణ కోరగా, ప్రభుత్వం నుంచి సోయా కొనుగోలు చేసినందుకు 6కోట్ల రూపాయలు వచ్చాయని, రైతులకు డబ్బులు ఎందుకు అందలేదో విచారించి సకాలంలో రైతులకు డబ్బులు అందేలా చేస్తామన్నారు.

## ఉత్సాహంగా మూడవరోజు క్రీడాపోటీలు



అంతర్ పాలిటెక్నిక్ క్రీడాపోటీల్లో సై అంటున్న విద్యార్థుల దృశ్యం

**కంది, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
కందిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడవరోజు గురువారం అంతర్-పాలిటెక్నిక్ క్రీడా-సాంస్కృతిక పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. మూడవరోజు నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో బాలురు, బాలికలు పోటీపడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల్లో కంది అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. బాలుర విభాగంలో వాలీబాల్ ఫైనల్ పోటీలో పాలెం పాలిటెక్నిక్‌ను ఓడించి విజేతగా నిలిచారు. త్రోబాల్ ఫైనల్‌లో టోర్నాలా పాలిటెక్నిక్‌పై విజయంసాధించి కంది విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పోటీల్లో ప్రతిభచాటిన కంది విద్యార్థులను అధ్యాపకులు, నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-డిసిపి తిరిరాజ్**



కార్యవర్గ సభ్యులకు సూచనలు చేస్తున్న డిసిపి తిరిరాజ్

**రామచంద్రాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
నూతనసంవత్సరం వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తెల్లాపూర్‌లోని మైహోమ్ అంకుర్‌లో తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్, నల్లగండ్ల, కొల్లూరు తదితర ప్రాంతాల్లోని గేటెడ్‌కమ్యూనిటీ కార్యవర్గసభ్యులకు మాదాపూర్ డిసిపి తిరిరాజ్ సూచించారు. గురువారం సభ్యులతో ముఖాముఖిగా సమావేశం అయి డిసెంబరు 31న జరుపుకునే వేడుకల గురించి పలు సూచనలు చేశారు. 31న వేడుకలుజరుపుకునే గేటెడ్ కమ్యూనిటీలవారు డిసెంబరు 21వ తారీఖు లోపు అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. సౌండ్ సిస్టంను రాత్రి 11.30గంటల వరకు మాత్రమే అనుమతిస్తామన్నారు. ఎలాంటి మాదక ద్రవ్యాలను వాడవద్దని సూచించారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ, తెల్లాపూర్‌లోని లేబర్‌క్యాంపులలో తరుచుగా పోలీసులు వెరిఫికేషన్ చేయాలని, ఈ ప్రాంతంలో వైన్స్ షాపుల వద్ద బహిరంగంగా మద్యం సేవించడాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. గేటెడ్ కమ్యూనిటీలలో పనిచేస్తున్నవారిని తరుచూ చెక్‌చేయాలని వినతిచేశారు. కార్యక్రమంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్, కొల్లూరు సిఐ గణేష్‌పటేల్, మియాపూర్, చందానగర్, రామచంద్రాపురం సిఐలు, మైహోమ్ అంకుర్ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, 46గేటెడ్ కమ్యూనిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు పిఆర్టీయు టిఎస్ వినతి

**-24శాతం హెచ్ఆర్ఏ కోసం పిఆర్టీయు టిఎస్ వినతి**



ఎ.మాణయ్య ఆధ్వర్యంలోని బృందం జిల్లా కలెక్టర్ ఎ.ప్రావీణ్యకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనంచేస్తూ గెజిట్ విడుదల చేసినందున సంగారెడ్డిజిల్లాలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి పరిధిలో విలీనంచేశారు. ప్రభుత్వ ఉత్తర్వులమేరకు జిహెచ్ఎంసి పరిధిలోకి మార్పు చేసిన విస్తీర్ణానికి 8కిలోమీటర్ల దూరంవరకు విలీనంకాబడిన మున్సిపాలిటీలలోని గ్రామాలు, పట్టణాలలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరిగిన జీవన వ్యయాన్ని అనుసరించి ఆర్థిక ప్రయోజనం కలగటానికి మూలవేతనంలో 24 హెచ్ఆర్ఏ పొందుటకు అర్హత కలిగి ఉంటారు. అందులో భాగంగా అర్హులైనవారికి సిసిఏ మంజూరుచేయాలని, అలాగే అందుకు అనుగుణంగా ఉత్తర్వుల విడుదలకుగాను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.ప్రావీణ్యకి పిఆర్టీయు టిఎస్ జిల్లాశాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య ఆధ్వర్యంలో ఒక బృందం ప్రాతినిధ్యం వహిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ..
ఈ విషయంలో సమగ్ర పరిశీలనగావించి త్వరిత గతిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. స్టేజ్2 అధికారులకు అతి తక్కువ రెమ్యునరేషన్ విషయాన్ని వారి దృష్టికి తీసుకురాగా వారికి 1000 రూపాయలు అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టిఎస్ పటాన్‌చెరు మండలశాఖ అధ్యక్షులు మహారెడ్డి విఠల్‌రెడ్డి, రామచంద్రాపురం మండలశాఖ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, అమీన్‌పూర్ మండలశాఖ అధ్యక్షులు ఆనంద్, జిన్నారం మండలశాఖ ప్రధాన కార్యదర్శి పవన్‌రాజ్, రాష్ట్ర బాధ్యులు త్రిశూల్, మొగులయ్య, బ్రహ్మ ఋషి, రామకృష్ణారెడ్డి, దేవదాస్, పాల్గొన్నారు.

## కడ్పల్‌లో విఠల్‌రెడ్డి గెలుపు

**సిర్గాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కడ్పల్‌లో బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థులు మల్లగారి విమలవిఠల్‌రెడ్డిని 37ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీచేసి ఓటమి చెందిన విమలవిఠల్‌రెడ్డి ఇప్పుడు మరోసారి సర్పంచ్‌గా పోటీచేసి విజయం సాధించారు. విమలవిఠల్‌రెడ్డి గెలుపుతో మద్దతుదారులు సంబరాలు చేసుకుని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## ఉజలంపాడ్‌లో సర్పంచ్‌గా పద్మజా సంజీవరెడ్డి

**సిర్గాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఉజలంపాడులో పద్మజాసంజీవరెడ్డిని ఓటర్లు బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. పద్మజాసంజీవరెడ్డి సర్పంచ్‌గా ఎన్నికవడంతో గ్రామంలో మద్దతుదారులు విజయోత్సవ ర్యాలీతో సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామస్థులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వాసర్‌లో హన్మంతును వరించిన విజయం

**సిర్గాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని వాసర్‌పంచాయతీలో బుధవారంజరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థులు హన్మంత్‌ను సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా పోటీచేసిన ప్రత్యర్థి అభ్యర్థిపై హన్మంతు 234ఓట్ల మెజార్టీలో విజయంసాధించి సర్పంచ్ కుర్చీని కైవసం చేసుకున్నాడు. హనుమంతు విజయంలో మద్దతుదారులు టపాసులుకాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

## వంగ్దాల్‌లో బిజెపి మద్దతుదారు పాండు గెలుపు

**సిర్గాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని వంగ్దాల్‌లో బుధవారంజరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతులో ఎన్నికలబరిలో నిలిచిన పాండును గ్రామస్థులు 225ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. పాండు విజయం సాధించడంతో బిజెపి శ్రేణులు పటాకులు కాలుస్తూ మిఠాయిలతో సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పించిన గ్రామస్థులకు పాండు కృతజ్ఞతలు తెలిపారు.

## బొమ్మారెడ్డిగూడెం ఉపసర్పంచ్‌గా రాజనీగోపాల్

**చౌటకూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం పంచాయతీ ఉపసర్పంచ్‌గా మూడ్ రజనీగోపాల్‌ను వార్డుసభ్యులు ఎన్నుకున్నారు. 14న పంచాయతీ ఎన్నికలు పూర్తయినా ఉపసర్పంచ్‌ను పలు అనివార్య కారణాలతో ఎన్నుకోలేకపోయారు. గురువారం ఎంపిడిఓ కె.శంకర్ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి 6వ వార్డుసభ్యులుగా ఎన్నికైన మూడ్ రాజనీగోపాల్‌ను ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జైపాల్‌నాయక్, ఎంపిఓ సువర్ణ, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్‌కుర్తిలో అత్యధికం కమలాపూర్‌లో అత్యల్పం

**మనూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఆయా గ్రామపంచాయతీలలో బుధవారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పుల్‌కుర్తిగ్రామంలో ప్రజలు 317 ఓట్ల భారీమెజార్టీతో బిఆర్ఎస్ మద్దతుదారు బ్యాగరి తుకారం (మండలంలో అత్యధికమెజార్టీ) సర్పంచ్‌గా విజయం సాధించగా మండల పరిధిలోని కమలాపూర్‌లో జె.రమేష్ 3ఓట్ల స్వల్పమెజార్టీతో సర్పంచ్‌గా విజయం సాధించారు.

## అంతరిక్షశాస్త్రం, రక్షణసాంకేతికతపై జాతీయ సెమినార్

**-ముఖ్య అతిథిగా డిఆర్‌డివో పూర్వశాస్త్రవేత్త డాక్టర్ జి.రామగురు**



జాతీయ సెమినార్ ప్రారంభం

**పటాన్‌చెరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
భారత వైమానికదళం సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అంతరిక్షశాస్త్రం, రక్షణసాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండురోజుల జాతీయ సెమినార్ గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఐఐటి హైదరాబాదులోని డిఆర్‌డివో ఇండస్ట్రీ అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డిఐఏ సిఓఈ) డైరెక్టర్ డాక్టర్ జి.రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. తన గురువు రవిశంకర్‌ను ఉటంకిస్తూ, యువ ఇంజనీర్లు ఊహను క్రమశిక్షణ, స్వేచ్ఛతో సమతుల్యం చేసుకోవాలన్నారు. సరైన సమయంలో, ఎంతో ఉపయుక్తమైన చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్న గీతంను ఆయన అభినందించారు.

## నియోజకవర్గంలో కాంగ్రెస్ సర్పంచ్‌లదే ఆధిక్యం

**-138పంచాయతీలలో 81స్థానాలు కాంగ్రెస్ కైవసం**

**జహీరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని ఆయామండలాల్లోని గ్రామాల్లో మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అధిక స్థానాలను కైవసం చేసుకున్నారు. నియోజకవర్గంలో 138గ్రామ పంచాయతీలు ఉండగా, 81స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుతో పోటీచేసినవారు, 48స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. 8మంది స్వతంత్ర అభ్యర్థులు విజయం అందుకున్నారు. కోహీర్ మండలంలోని పైడిగుమ్మల్‌లో బిజెపి మద్దతుదారు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లో కాంగ్రెస్ సర్పంచ్‌లు అధికంగా ఎన్నికయ్యారు. జహీరాబాద్ మండలంలో 11 స్థానాలను, ఝరాసంగం మండలంలో 15పంచాయతీలను బిఆర్ఎస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. న్యాల్‌కల్ మండలంలో 38పంచాయతీలకుగాను 25కాంగ్రెస్, 11బిఆర్ఎస్, ఒక స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

## 21న జాతీయ లోక్ అదాలత్

**కల్హేర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
ఈ నెల 21వ తారీఖున జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు, కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్ లాంటి వివాదాలు మెగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుని డబ్బులు, సమయాన్ని ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజీమార్గమే రాజమార్గం అని గుర్తించాలని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు.

## ధ్యానంతో ఎన్నో అద్భుతాలు

**గజ్వేల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**
మిరాకిల్ ఆఫ్ మైండ్ పేరుతో కేవలం 7 నిమిషాల్లోనే ధ్యానం ద్వారా మన జీవితంలో ఎన్నో అద్భుతాలు తీసుకురావడమే లక్ష్యంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్ వరకు 500 కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని ఆల్ఫా ఒమేగా పాఠశాలకు వచ్చిన ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రేమబాబు, ప్రిన్సిపాల్ శ్రీలత, నిర్వాహకుడు ఓంప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటసాయి, బాబు, అభి, లక్ష్మి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.